## శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

## అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**10-09-2026 నుండి 16-09-2026**

**గత మూడు రోజులుగా వాతావరణం**

గత మూడు రోజులుగా దక్షిణ తెలంగాణ ప్రాంతంలో మబ్బులతో కూడిన వాతావరణం కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రత 28 డిగ్రీల సెల్సియస్ మరియు కనిష్ట ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. ఈ మూడు రోజుల్లో అక్కడక్కడా తేలికపాటి వర్షాలు నమోదయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో వర్షపాతం చాలా స్వల్పంగా ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో చిరుజల్లులతో కూడిన వర్షాలు కురిశాయి.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన**

రాబోయే ఐదు రోజుల్లో మబ్బులతో కూడిన వాతావరణం కొనసాగుతుంది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉంది.

- సగటు గరిష్ట ఉష్ణోగ్రతలు - **26.4°C**
- సగటు కనిష్ట ఉష్ణోగ్రతలు - **20.8°C**

**మొదటి రోజు (10/09/2026 08:30 గంటల నుండి 11/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ) తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**రెండవ రోజు (11/09/2026 08:30 గంటల నుండి 12/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ) తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**మూడవ రోజు (12/09/2026 08:30 గంటల నుండి 13/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.. భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ) తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది.

**నాలుగవ రోజు (13/09/2026 08:30 గంటల నుండి 14/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు. ఉరుములు మరియు ఈదురు గాలులు (గాలి వేగం గంటకు 30-40 కి .మీ) తో కూడిన వర్షాలు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది

**ఐదవ రోజు (14/09/2026 08:30 గంటల నుండి 15/09/2026 08:30 గంటల వరకు)**

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. హెచ్చరికలు లేవు.

కూరగాయలు

- మబ్బులతో కూడిన అధిక తేమ కలిగిన ముందస్తు వాతావరణ సూచన ఉన్నందున, తేమతో టమాటా, మిరప, వంకాయ, బెండ పంటల్లో ఆకుమచ్చలు, కాండం/వేరు కుళ్లు తెగులు వచ్చే అవకాశం ఉంది. వ్యాధి సోకిన ఆకులను గుర్తించిన వెంటనే తొలగించి, కార్బెండజిమ్ @ 1 గ్రా./లీ. లేదా మాంకోజెబ్ @ 2.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన తెల్లదోమ, పేనుబంక, తామర పురుగులు, పచ్చదోమల ఉధృతి పెరిగే అవకాశం ఉంది. వీటి పర్యవేక్షణకు ఎకరాకు 20 పసుపు + 20 నీలం రంగు  జిగురు అట్టలు ఏర్పాటు చేయాలి. ఉధృతి అధికంగా ఉంటే ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL @ 0.3–0.4 మి.లీ./లీ. పిచికారీ చేయాలి.
- మిరప
  - ➢ పొడి వాతావరణ పరిస్థితుల్లో, కొత్తగా నాటిన మిరప మొక్కలను తేమ ఒత్తిడి మరియు నాటిన తరువాత కలిగే ఒత్తిడి అధికమించేందుకు  సంబంధించి నిరంతరం పర్యవేక్షించాలి. డ్రిప్ ద్వారా అవసరాన్ని బట్టి నీటిని అందిస్తూ, మల్చింగ్ ద్వారా నేలలో తేమను నిలుపుకోవాలి. వర్షం కురిసిన తరువాత పొలంలో నీరు నిల్వ ఉండకుండా నీటి పారుదల సౌకర్యాన్ని కల్పించాలి.
  - ➢ నల్లతామర పురుగుల ఉనికిని పర్యవేక్షించడానికి, ఎకరానికి 8-10 నీలి రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే, స్పైనోసాడ్ 45% SC @ 0.3 మి.లీ./లీ నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - ➢ తెల్లదోమ ఉనికిని పర్యవేక్షించడానికి, ఎకరానికి 8-10 పసుపు రంగు జిగురు అట్టలను ఏర్పాటు చేసుకోవాలి.దోమ ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే, థయామెథాక్సామ్@ 0.3 గ్రా/లీ.లేదా స్పైనెటోరం 11.7% SC @ 0.5 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.

పండ్లు

- ➢ మామిడి
  - ➢ ఆకు గూడు కట్టే పురుగుల గూళ్లను వెదురు కర్రలతో దులిపి, క్లోరిపైరిఫాస్ @ 2 మి.లీ./లీ. లేదా ఎసిఫేట్ @ 1.5 గ్రా./లీ. పిచికారీ చేయాలి.
  - ➢ కొత్తగా చిగురించిన ఆకుల పై పక్షి కన్ను తెగులు గమనిస్తే, కార్బెండిజమ్ మందును 1 గ్రా లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.
- జామ
  - ➢ టీ దోమ మరియు గజ్జితెగులు యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను, ఎండు పుల్లలను సేకరించి నాశనం చేయాలి మరియు ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5 - 1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.

- ➢ జామలో కాయ సైజ్ పెరుగుదలకు – 13 – 0 – 45 - 10 గ్రా/లీ మరియు బోరాన్ (20%) 1 గ్రా/లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- నిమ్మ మరియు బత్తాయి
  - ➢ దీర్ఘకాలిక పొడి వాతావరణం కారణంగా, నిమ్మ మరియు బత్తాయి లేత తోటలలో మొక్కల పెరుగుదల కోసం డ్రిప్ ద్వారా రోజుకు 2 - 3 గంటల నీటి తడులు ఇవ్వాలి.
  - ➢ నిమ్మతోటలలో గజ్జితెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి, నాశనం చేసి, ఆ పై కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP @ 3 గ్రా/లీ మరియు ప్లాంటోమైసిన్ 3 గ్రా/10 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

తోట పంటలు, సుగంధ ద్రవ్య మరియు ఔషధ మొక్కలు

- పసుపు
  - ➢ తేలికపాటి భూములైతే 2 నుండి 4 సార్లు బరువైన నేలలైతే 1 నుండి 2 సార్లు నీటితడులు ఇవ్వాలి.
  - ➢ యూరియా 50 కేజీలు ఒక ఎకరాకు మరియు పోటాష్ 25 కేజీలు ఒక ఎకరాకు ఉండే విదంగా పై పాటుగా చల్లుకోవాలి.
  - ➢ పసుపు పంటలో 1 నుండి 2 శాతం ఆకుమచ్చ లేదా తాటాకుమచ్చ తెగులు కనపడగానే కార్బెన్డజిమ్ + మాంకోజెబ్ 2.0 గ్రా/లీటరుకు లేదా అజోక్సీస్ట్రోబిన్ + టెబ్యుకోనజోల్ 2.0 గ్రా/లీ ఉండే విదంగా ఆకుల మీద పిచికారీ చేసుకోవాలి.
- అల్లం
  - ➢ తేలికపాటి భూములైతే 3 నుండి 4 సార్లు బరువైన నేలలైతే 2 నుండి 3 సార్లు నీటితడులు ఇవ్వాలి.
  - ➢ యూరియా 30 కేజీలు ఒక ఎకరాకు మరియు పోటాష్ 15 కేజీలు ఒక ఎకరాకు ఉండే విదంగా పై పాటుగా చల్లుకోవాలి.
  - ➢ అల్లం పంటలో 1 నుండి 2 శాతం ఆకుమచ్చ లేదా తాటాకుమచ్చ తెగులు కనపడగానే కార్బెన్డజిమ్ + మాంకోజెబ్ 2.0 గ్రా/లీటరుకు ఉండే విదంగా ఆకుల మీద పిచికారీ చేసుకోవాలి.
- ఆయిల్ పామ్
  - ➢ వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, ముదురు తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 220–270 లీటర్ల నీరు, లేత తోటల్లో ప్రతి మొక్కకు రోజుకు 110–140 లీటర్ల నీరు ఇవ్వాలి.
  - ➢ కొమ్ము పురుగు ఉనికిని పర్యవేక్షించడానికి ఎకరానికి 1 లింగాకర్షక బుట్టను ఏర్పాటు చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే, ల్యామ్డాసైహలోత్రిన్@ 1 మి.లీ./లీ నీటికి కలిపి, ప్రధానంగా మొవ్వు భాగంలో పిచికారీ చేయాలి.

పూలు

- **చామంతి** - మొక్క కింది భాగంలోని ఆకులపై ఏర్పడే ముదురు గోధుమ లేదా నలుపు రంగు సెప్టోరియా మచ్చలను గమనించినట్లైతే ముందుస్తు నివారణ చర్యగా క్లోరోథలోనిల్ లీటరు నీటికి 2 మి.లీ చొప్పున కలిపి పిచికారీ చేయాలి. కింది ఆకుల పై మందు బాగా పడేలా చూసుకోవాలి.

- **సుగంధరాజం** (**రజనీగంధ**) - మొగ్గ ఈగ మరియు పిండి నల్లి పట్ల అప్రమత్తంగా ఉండాలి. ప్రారంభ దశలోనే పురుగులను గమనిస్తే, ఎకరాకు 25-30 పసుపు రంగు జిగురు అట్టలను మొక్కల పై భాగంలో అమర్చాలి.